*No. of Printed Pages : 4*

**SAE-102**

# 2017

## GENERAL ESSAY

## PAPER I

*Time : 3 hours* *Maximum Marks : 150*

***Instructions :***

*(i) The question paper is in three sections. Each section has three essay questions. The candidate has to write answers to three essay questions, **one** from each section compulsorily. Each question carries 50 marks.*

*(ii) Enough space is available in the Answer Sheet for writing all answers. There is no provision for additional Answer Sheets.*

*(iii) The candidate has to write his answers in the medium chosen by him only. If there is any deviation from paper to paper or part of the paper, the candidature would become invalid.*

*(iv) Underlining or highlighting or putting special marks in answers would make the Answer Sheet invalid. Writing in different inks would also make the paper invalid. Candidates must use either blue or black ink only. Otherwise, the paper will be treated as invalid.*

*(v) Though the paper in English is taken as standard for valuation under normal circumstances, if necessary, a balanced view would be taken after comparing English and Telugu versions.*

**సూచనలు :**

*(i)* ప్రశ్న పత్రములో మూడు భాగములు ఉన్నవి. ప్రతి భాగములో మూడు ప్రశ్నలు ఉన్నవి. అభ్యర్థి ప్రతి భాగమునుండి తప్పనిసరిగా ఒక్కొక్క ప్రశ్నకు చొప్పున మొత్తం మూడు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయవలెను. ప్రతి ప్రశ్నకు 50 మార్కులు ఉంటాయి.

*(ii)* సమాధాన పత్రములో అన్ని జవాబులు వ్రాయుటకు తగిన స్థలము కలదు. అదనపు సమాధాన పత్రము ఇచ్చు సౌకర్యము లేదు.

*(iii)* అభ్యర్థి తాను ఎన్నుకొన్న మాధ్యమములోనే జవాబులు వ్రాయవలెను. ఒక ప్రశ్న పత్రము మరియు ఇంకొక ప్రశ్నపత్రముల మధ్య కానీ లేక ఒకే ప్రశ్న పత్రములో కానీ, రెండు వేరు వేరు భాషలలో వ్రాసినట్లైతే, ప్రశ్న పత్రము మదింపు చేయబడదు.

(iv) *జవాబుల క్రింద గీత గీసినా లేక హైలైట్ చేసినా లేక ఏదైనా ప్రత్యేక మైన గుర్తు పెట్టినా, జవాబు పత్రము మదింపు చేయబడదు. అదే విధముగా జవాబులు వేరు వేరు రంగుల సిరాతో కూడా వ్రాయరాదు. అభ్యర్థులు కేవలము నీలి రంగు సిరా కానీ నల్ల సిరా కానీ వాడవలెను. లేనిచో జవాబు పత్రము మదింపు చేయబడదు.*

(v) *ప్రశ్న పత్రము మదింపు చేయునపుడు ఆంగ్లము లోని పత్రమును ప్రామాణికముగా తీసుకొన్నప్పటికీ, అవసరం అయితే ఆంగ్లములోని మరియు తెలుగు లోని పత్రములను పరిశీలించి, సంతులనాత్మక నిర్ణయము తీసుకొనబడుతుంది.*

## SECTION I

## భాగము I

1. In Stephen Hawking's words, "Mankind must move to outer space within a century". In the backdrop of his prediction, what are the factors leading to pessimism in turning around the global environmental degradation ? Discuss.

   స్టీఫన్ హాకింగ్ మాటలలో "ఒక శతాబ్ది లోపల, మానవ జాతి భూమిని వదలి అంతరిక్షములో వేరే చోటికి పయనము చేయాల్సిందే". ఆయన భవిష్య వాణి నేపద్యములో, ప్రపంచ పర్యావరణ విధ్వంసాన్ని తిరుగు ముఖము పట్టించలేము అన్న నిరాశకు దారి తీస్తున్న కారణాలు ఏమిటో చర్చించండి ?

2. India is called the "surrogacy hub" of the World. Can commercial surrogacy be seen just as another industry ? Evaluate in light of the bill regulating surrogacy pending before the Parliament.

   భారత దేశాన్ని, ప్రపంచములో "అద్దె గర్భాల ఆటపట్టు" అని అంటున్నారు ? అద్దె గర్భాల వ్యాపారాన్ని, కేవలము ఇంకొక పరిశ్రమగా చూడవచ్చా ? పార్లమెంట్ ముందున్న అద్దె గర్భాల నియంత్రణ బిల్లును దృష్టిలో పెట్టుకొని పై అంశాన్ని బేరీజు వేయండి ?

3. "Most of India's college graduates are unemployable," said ex-President Pranab Mukherjee, during his tenure. The crisis in higher education needs to be addressed through policy measures. Comment.

   "భారత దేశంలోని చాలామంది పట్టభద్రులు ఉద్యోగానికి పనికిరారు" అని ప్రణబ్ ముఖర్జీ, మాజీ రాష్ట్రపతిగా ఉన్న సమయములో అన్నారు. ఉన్నత విద్యారంగములోని సంక్షోభాన్ని, విధాన చర్యల ద్వారా సరిచేయాలి అనే అంశంపై వ్యాఖ్యానించండి ?

## SECTION II

## భాగము II

**4.** There is a marked shift in India's foreign policy initiatives under the leadership of Prime Minister Narendra Modi. Discuss the important changes and developments.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వములో, భారత విదేశాంగ విధాన చర్యలలో ప్రస్ఫుటమైన మార్పు ఉన్నది. ఈ విషయములో ముఖ్యమైన మార్పులను మరియు పరిణామాలను చర్చించండి ?

**5.** The Constitution of India provides protection to life and liberty of a citizen. At the same time, growing events of terrorism, naxalism and mob violence, underscore the need for stringent laws for control. Discuss the measures to be taken for striking a balance between both.

భారత రాజ్యాంగము ప్రతి పౌరుని ప్రాణానికి మరియు స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుంది. అదే సమయములో, పెరుగుతున్న తీవ్రవాద, నక్సల్ వాద మరియు సామూహిక హింసాత్మక సంఘటనలు, నియంత్రణ కోసము కఠినమైన చట్టాలు ఉండాలని నొక్కి వక్కాణిస్తున్నాయి. వీటి మధ్య సమతుల్యత సాధించడము కోసం తీసుకొనవలసిన చర్యలను చర్చించండి ?

**6.** There is a global resurgence of nationalism or right wing. Discuss its implications for democracy and the neo-liberal economic policies.

ప్రపంచ వ్యాప్తముగా జాతీయవాదము మరియు మిత వాద (దక్షిణపక్ష) భావాలు మరోసారి వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యము మీద మరియు నూతన ఉదారవాద ఆర్థిక విధానాల మీద వాటి ప్రభావము ఎలా ఉంటుందో చర్చించండి ?

## SECTION III
## భాగము III

**7.** After reorganisation, the State of Andhra Pradesh is without a separate capital. The Chief Minister of Andhra Pradesh envisages a world class city. While analysing the progress so far in realising the goal, evaluate Amaravathi as a "city for all".

పున్వర్వ్యస్థీకరణ తరువాత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రాజధాని లేదు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి, ఒక ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించాలని సంకల్పించారు. ఈ లక్ష్యాన్ని సాధించడములో ఇప్పటి వరకు ఉన్న ప్రగతిని విశ్లేషిస్తూ, అమరావతి "అందరి నగరముగా" రూపొందుతున్నదా, విశ్లేషించండి ?

**8.** 2017 has been declared as the International Year of Sustainable Tourism for development. In this context, discuss the initiatives taken by the Government of Andhra Pradesh for promotion of tourism. What additional steps may be taken to sustain tourism as an industry ?

2017 సంవత్సరాన్ని, అభివృద్ధి కొరకు సుస్థిర పర్యాటక అంతర్జాతీయ సంవత్సరముగా గుర్తించారు. ఈ సందర్భములో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టిన చర్యలను వివరించండి. పర్యాటక రంగాన్ని, ఒక సుస్థిర పరిశ్రమగా చేయాలంటే, ఇంకా ఏ అదనపు చర్యలు తీసుకొనాలో తెలుపండి ?

**9.** Regional disparity is one of the key factors for demand of bifurcation of States in India. In light of this, how can balanced regional development be ensured in the State of Andhra Pradesh ?

భారత దేశంలో రాష్ట్ర విభజన కోరటానికి ముఖ్య కారణాలలో, ప్రాంతీయ అసమానత ఒకటి. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో సంతులిత/సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సాధించడము ఎలాగో తెలుపండి ?